క్లుప్తంగా

శ్రీవేంకటేశ్వరస్వామికి లక్ష పుష్పార్చన



నర్సంపేట : పట్టణంలోని శ్రీభూనీలా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వేంకటేశ్వర స్వామి విగ్రహానికి అర్చకులు రామానుజచార్యులు శనివారం లక్ష పుష్పార్చన వైభవోపేతంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర జగన్‌మోహన్‌రెడ్డి, సభ్యులు వేంశెట్టి శ్రీనివాస్, దుబ్బ రమేష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని గుంటూరుపల్లికి చెందిన సాంబయ్య సతీమణికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ శనివారం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో సాంబయ్య సతీమణికి సీఎంఆర్‌ఎఫ్ మంజూరైందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బండారుపల్లి హనుమంతరావు, ఉపాధ్యక్షులు లావుడ్య శివ, గద్దె వెంకటేశ్వర్లు, కిసాన్ సెల్ అధ్యక్షుడు బండారుపల్లి దేసింగిరావు, ఆరకట్ల నర్సింహారావు, దొరకచర్ల అఖిల్‌రెడ్డి, కొయ్య చిన్నమ్మాయి, తదితరులు పాల్గొన్నారు.

బాలలకు పలకల పంపిణీ



గీసుకొండ : పద్మశాలి సంఘం జిల్లా నాయకుడు ఎలిగేటి కిష్టయ్య గ్రేటర్ వరంగల్ పరిధిలోని 16వ డివిజన్‌లోని ధర్మారం అంగన్‌వాడీ కేంద్రంలో బాలలకు పలకలు, బలపాలు, పండ్లు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అతడి మనుమరాలు సిసిర జన్మదినం సందర్భంగా పంపిణీ చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మనోజ్, కొక్కొండ శ్రీకాంత్, గట్టికొప్పుల రమేశ్, మల్లేశం, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పరామర్శ



సంగెం : మండలంలోని కాట్రపల్లిలోని పలు కుటుంబాలను రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు శనివారం పరామర్శించారు. గ్రామానికి చెందిన రిపోర్టర్ గాయపు రాజును అతడి తల్లి రామక్క ఇటీవల మృతి చెందగా పరామర్శించారు. అలాగే బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మేకల దూడయ్య కాలుకు శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు పసునూరి సారంగపాణి, గూడ సుదర్శన్‌రెడ్డి, వీరాచారి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో..



రాయపర్తి : మండలంలోని కొత్తూరులో తాటికాయల నర్సమ్మ ఇటీవల, దండ శ్రీరామమ్మ శనివారం మృతి చెందగా బాధిత కుటుంబాలను కాంగ్రెస్ నాయకులు శనివారం పరామర్శించారు. కార్యక్రమాల్లో తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యా నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు కందికట్ల యాకయ్య, నాయకులు అప్పిడి నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు..



ఖానాపురం : మండలంలోని నాజీతండాకు చెందిన మాజీ సర్పంచ్ బాధావత్ బాలకిషన్ అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయన్ను మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ శనివారం పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుమన్, సొసైటీ డైరెక్టర్ రాజు, మాజీ ఉపసర్పంచ్ ఉపేందర్, నాయకులు యాదగిరి, యాకుబ్‌పాషా, లింగయ్య, మురళి, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో శ్రీకృష్ణాష్టమి ముందస్తు వేడుకలు



పర్వతగిరి : కృష్ణుడు, గోపిక వేషధారణలో విద్యార్థులు



నెక్కొండలో..

సాక్షి నెట్‌వర్క్ : జిల్లాలోని చెన్నారావుపేట, సంగెం, నెక్కొండ, పర్వతగిరి, నల్లబెల్లి, తదితర మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లలో శ్రీకృష్ణాష్టమి ముందస్తు వేడుకలు శనివారం నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడి, గోపికల వేషధారణలో అలరించారు. పాఠశాలల్లో పండుగ వాతావరణం నెలకొంది. చిన్నారులు ఉట్టి కొట్టి సందడి చేశారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.



చెన్నారావుపేట : వేడుకలో విద్యార్థులు



సంగెం : సిద్ధార్థ పాఠశాలలో..



రాయపర్తి : లహరి పబ్లిక్ స్కూల్‌లో..



నల్లబెల్లిలో..

రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు



నల్లబెల్లి : మొక్కలు నాటుతున్న సిబ్బంది

సాక్షి స్పందన

నల్లబెల్లి : మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డుకు ఇరువైపులా గ్రామ పంచాయతీ సిబ్బంది శనివారం మొక్కలు నాటారు. 'సాక్షి'లో ప్రచురించిన 'డీఆర్‌డీఓ ఆదేశాలు బేఖాతరు..!' కథనానికి జిల్లా ఉన్నతాధికారులు స్పందించారు. మొక్కలు నాటించకపోవడానికి గల కారణాలు తెలుసుకున్నారు. ఎందుకు పర్యవేక్షించడం లేదని ఏపీఓ వెంకట్‌నారయణను ఫోన్‌లో మందలించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మొక్కలు నాటించేలా చర్యలు తీసుకోవాలని నర్సంపేట క్లస్టర్ టీఏ సుధాకర్‌ను అధికారులు ఆదేశించారు. ఈ క్రమంలో సుధాకర్ పర్యవేక్షణలో గ్రామ పంచాయతీ సిబ్బంది మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏపీఓ వెంకట్‌నారాయణ, ఈజీఎస్ టీఏలు నరేష్, సాయి, రాజు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు

దుగ్గొండి : మండలంలోని రేబల్లెలోని ఎస్సీ కాలనీలో పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టారు. 'అటెన్షన్ ప్లీజ్' శీర్షికతో 'సాక్షి' ప్రచురించిన 'పారిశుద్ధ్యం అస్తవ్యస్తం' కథనానికి అధికారులు స్పందించారు. సైడ్ కాల్వల్లోని పూడిక మట్టిని, పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. సైడ్ కాల్వలను శుభ్రం చేసి మురుగు నీరు బయటికి వెళ్లేలా ఏర్పాట్లు చేశారు.

యోగా పోటీల్లో విద్యార్థులకు పతకాలు



వర్ధన్నపేట : విజేతలుగా నిలిచిన విద్యార్థులతో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

వర్ధన్నపేట : మండలంలోని ఇల్లంద గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు యోగా పోటీల్లో పతకాలు సాధించారని హెచ్‌ఎం విజయ తెలిపారు. ఈ సంద్భంగా పతకాలు సాధించిన చరణ్, రాధికలను హెచ్‌ఎం విజయ, పీఈటీ భవానీ, ఉపాధ్యాయులు కృష్ణ కిషోర్, కుమార్, సుజాత అభినందించారు. అనంతరం హెచ్‌ఎం మాట్లాడారు. వరంగల్ జూపార్క్ వద్ద యోగా అసోసియేషన్ ప్రతినిధి రాము ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ఆరో తరగతి చదువుతున్న చరణ్ గోల్డ్, ఏడో తరగతి విద్యార్థి రాధిక సిల్వర్ మెడల్ సాధించినట్టు తెలిపారు.

'శివాని' విద్యార్థుల ప్రతిభ

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామ శివారులోని శివానీ హైస్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి యోగా పోటీల్లో ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు అభినందించి మాట్లాడారు. దివ్య, వెన్నెల రెండో, మూడో స్థానాల్లో స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలి పారు. కార్యక్రమంలో డైరెక్టర్లు రాహుల్ వర్మ, స్వాతి దేవేందర్, కిరణ్, రామకృష్ణ, ప్రిన్సిపాల్ సురేందర్, యోగా గురువు సదానందం తదితరులు పాల్గొన్నారు.

గీతాంజలి స్కూల్ విద్యార్థిని..

చెన్నారావుపేట : నర్సంపేటలోని గీతాంజలి స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న మండలంలోని ఉప్పరపల్లికి చెందిన సాత్విక రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. సాత్వికను తల్లిదండ్రులతోపాటు గ్రామస్తులు అభినందించారు.

రుణమాఫీ అమలు ఓర్వలేకే దుష్ప్రచారం



నర్సంపేట : వాల్‌పోస్టర్లను చించుతున్న రతన్

నర్సంపేట : కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చేసిన రూ.2 లక్షల రుణమాఫీ అమలును ఓర్వలేకే బీఆర్‌ఎస్ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకుడు దండెం రతన్‌కుమార్ అన్నారు. రుణమాఫీ జరగలేదంటూ పట్టణంలో బీఆర్‌ఎస్ నాయకులు ఏర్పాటు చేసిన వాల్‌పోస్టర్లను శనివారం ఆయన చించివేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం మీద బురద జల్లే ప్రయత్నం చేస్తూ ప్రజల్లో అభాసు పాలవుతున్నారని చెప్పారు. బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడికి చిత్తశుద్ధి ఉంటే రుణమాఫీ కాని రైతుల జాబితాను జిల్లా కలెక్టర్‌కు అందించాలని సూచించారు. ఇకనైనా బీఆర్‌ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. లేనిపక్షంలో రైతుల చేతిలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

సొసైటీ పరిధిలోని 1,907 మందికి త్వరలో..

సంగెం : మండలంలోని కాపులకనిపర్తి సొసైటీ పరిధిలోని 1,907 మంది రైతులకు త్వరలో రుణమాఫీ జరుగుతుందని చైర్మన్ దొమ్మాటి సంపత్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. సొసైటీ పరిధిలోని రైతుల సమస్యను వ్యవసాయ శాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

రాజకీయ లబ్ధి కోసమే ధర్నాలు

ఖానాపురం : బీఆర్‌ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసమే ధర్నాలు చేస్తున్నారని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు. పదేళ్ల పాలనలో రుణమాఫీ చేయని బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రుణమాఫీ కాని రైతులు నేరుగా వ్యవసాయ శాఖ అధికారులకు దరఖాస్తు ఇవ్వాలని సూచించారు.

నిర్వాసితులు 27లోగా అభ్యంతరాలు తెలియజేయాలి

సంగెం : సంగెం–గీసుకొండ మండలాల పరిధిలో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు నిర్మాణం కోసం భూములు సేకరించిన క్రమంలో ఇళ్ల స్థలాల కేటాయింపులో అభ్యంతరాలు ఉంటే ఈనెల 27లోగా లిఖితపూర్వకంగా తెలియజేయాలని తహసీల్దార్ రాజ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. గతంలోనే నిర్వాసితులకు అవార్డులు ఆమోదించి పరిహారం చెల్లించినట్టు పేర్కొన్నారు. ప్రస్తుతం భూ నిర్వాసిత రైతులకు ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం కృష్ణానగర్, చింతలపల్లి, కుంటపల్లి, సంగెం గ్రామ పంచాయతీల్లో జాబితాలను ఉంచామని తెలిపారు. జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదు చేయొచ్చని స్పష్టం చేశారు. ఫిర్యాదులు, అభ్యంతరాలను ఆర్డీఓకు నివేదించి పరిష్కరిస్తామని వివరించారు.

అటెన్షన్ ప్లీజ్



బాబోయ్.. గుంత

మండల కేంద్రంలో బొడ్రాయి వద్ద నడిరోడ్డుపై ఉన్న గుంత ప్రమాదకరంగా తయారైంది. 'బాబోయ్.. గుంత' అంటూ వాహనదారులు, ప్రజలు బెంబేలెత్తుతున్నారు. నల్లా నీటి పైపులైన్ మరమ్మతు కోసం తవ్విన గుంతను వారం రోజులైనా పూడ్చడం లేదు. గుంతలో లారీ టైర్ వేసి చేతులు దులుపుకున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రమాదం జరిగితే తప్ప పట్టించుకోరా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సదరు గుంతను వెంటనే పూడ్చి ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. -సంగెం

ప్రశ్నించాల్సిన అధికారి పేరు :
రవీందర్, పంచాయతీ కార్యదర్శి
ఫోన్‌నంబర్ : 9908246285

అంధకారంలో ఎస్సీ కాలనీ

రాయపర్తి : మండలంలోని సన్నూరులోని ఎస్సీ కాలనీలో అంధకారం నెలకొంది. వీధుల్లో ఉన్న విద్యుత్ లైట్లు వెలగని దుస్థితి నెలకొంది. కాలనీలోని రహదారుల్లో 20 స్తంభాలుండగా అందులో 17 వెలగడం లేదు. దీంతో రహదారులు అంధకారంగా మారి వృద్ధులు, చిన్నారులు రాత్రివేళ ఏదైనా పని ఉంటే బయటకు రావాలంటే బెంబేలెత్తుతున్నారు. విద్యుత్, పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వీడి అన్ని విద్యుత్ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

సన్మానం



రాయపర్తి : సీఐగా బదిలీపై వచ్చిన శ్రీనివాసరావును తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్‌తో కలిసి సూర్యతండా గ్రామ కమిటీ నాయకులు శనివారం శాలువాతో సన్మానించారు. సీఐకి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు బనిషా నాయక్, మాజీ సర్పంచ్ మూనావత్ అమ్మి మాంజ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల నాయకుల..

వర్ధన్నపేట : సీఐ శ్రీనివాసరావును కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, నాయకుడు పోశాల వెంకన్న పూలబొకె అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణలో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

దళితుల రిజర్వేషన్ పెంచాలి

● డీఎస్‌ఎస్‌ఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గబ్బెట బాబు

రాయపర్తి : జనాభా దామాషా ప్రకారం దళితుల రిజర్వేషన్ 15 నుంచి 21 శాతానికి పెంచాలని తెలంగాణ దళిత జన సంక్షేమ సమితి (డీఎస్‌ఎస్‌ఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గబ్బెట బాబురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చేవెళ్ల సభలో దళితులకు ఇచ్చిన హామీ మేరకు అంబేడ్కర్ అభయహస్తం పథకాన్ని అమలు చేసి రూ.12 లక్షల ఆర్థికసాయాన్ని దళితులకు యుద్ధప్రాతిపదికన అందజేయాలని, పింఛన్ సౌకర్యం కల్పించాలని, బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, ఇల్లు లేని దళిత కుటుంబాలకు స్థలాలిచ్చి ఇల్లు కట్టించాలని, ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని ఆకాంక్షించారు. సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి చిర్ర సంపత్, మండల అధ్యక్షుడు మేడ బాబు, చిర్ర ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పోటీతత్వాన్ని పెంచుకుని రాణించాలి



వ్యాసరచనను పరిశీలిస్తున్న సరళ, టీచర్లు

చెన్నారావుపేట : విద్యార్థులు పోటీతత్వాన్ని పెంచుకుని చదువులో రాణించాలని నోడల్ ఆఫీసర్ సరళ ఆకాంక్షించారు. మండల రిసోర్స్ సెంటర్‌లో వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు శనివారం నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలకు ఆమె అతిథిగా హాజరై మాట్లాడారు. మండల స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులు ఈనెల 28న జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఒక్కో అంశంలో ప్రథమ బహుమతిగా రూ.36 వేలు, ద్వితీయ బహుమతి కింద రూ.30 వేలు, తృతీయ బహుమతిగా రూ.27 వేలు బహుమతి లభిస్తుందని చెప్పారు. 'ద రోల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్ పావర్టీ ఎరాడికేషన్, డెమోక్రసీ యాస్ ఏ టూల్ టు డెవలప్‌మెంట్' అనే అంశంపై మండల స్థాయిలో పోటీ నిర్వహించామన్నారు. 'టెక్నికల్ స్కిల్స్ ఆర్ మోర్ ఇంపార్టెంట్ దెన్ కమ్యూనికేషన్ స్కిల్స్ ఫర్ ఎంప్లాయ్‌మెంట్, గర్ల్స్ అండ్ బాయ్స్ ఆర్ ఈక్వల్ అండ్ మస్ట్ బీ ట్రీట్ ఇక్వాలిటీ' అంశాలపై గ్రూపుల వారీగా ఉపన్యాస పోటీలు నిర్వహించామన్నారు. ఉపన్యాస పోటీల్లో విజేతలుగా కేజీబీవీ విద్యార్థులు వర్షిత, సింధూజ, వ్యాసరచన పోటీలో ఉప్పరపల్లి హైస్కూల్‌కు చెందిన అక్షిత, సాత్విక విజేతలుగా నిలిచినట్లు వివరించారు. కార్యక్రమంలో గైడ్ టీచర్లు పిన్నింటి బాలాజీరావు, సుందర్, రజిని, హరి, అశోక్, అనుపమ, శంకర్, సీఆర్‌పీలు సంపత్, స్వామి, బాలు, శిల్ప, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

మానసిక దృఢత్వంతోనే లక్ష్యసాధన



సమావేశంలో మాట్లాడుతున్న భరత్‌కుమార్

వర్ధన్నపేట : మానసిక దృఢత్వం కలిగి ఉంటే లక్ష్యాన్ని సాధించగలరని ప్రముఖ మానసిక వైద్యుడు డాక్టర్ ఎస్.భరత్‌కుమార్ స్పష్టం చేశారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గూళ్ల వెంకటయ్య అధ్యక్షతన 'టెలీమానస్' ఆధ్వర్యంలో మానసిక రుగ్మతలపై శనివారం నిర్వహించిన అవగాహన సదస్సుకు భరత్‌కుమార్ అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఒత్తిడికి గురి కావొద్దని చెప్పారు. నిత్యం ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటేనే సక్సెస్ సాధించగలరని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో చదువుకుంటే ఉత్తమ ఫలితాలు సాధించడం ఖాయమన్నారు. తొందరపడి నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా మానసిక వేదనకు గురి కాకుండా దృఢమైన ఆలోచనతో ముందుకు సాగితే పరిష్కారం అవుతాయని చెప్పారు. మానసిక సమస్యలు ఎదురైతే టోల్ ఫ్రీ నంబర్ 14416కు ఫోన్ చేసి చికిత్స పొందవచ్చని తెలిపారు. సదస్సులో అధ్యాపకులు రాజేంద్రప్రసాద్, సువర్ణవేణి, రాజ్‌కుమార్, తిరుపతి, శోభారాణి, స్వరూప, సమీనా, డాక్టర్ వేణు మాధవి, బోధనేతర సిబ్బంది రజిత, అనిల్‌కుమార్, వనమాల, ఇద్దమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కీటక జనిత వ్యాధులతో జాగ్రత్త



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది

గీసుకొండ : వర్షాకాలంలో కీటక జనిత వ్యాధులతో జాగ్రత్తగా ఉండాలని మండల వైద్యాధికారి దేవేందర్ కోరారు. మండలంలోని విశ్వనాథపురంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దేవేందర్ మాట్లాడారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న నేపథ్యంలో సమాజంలోని ప్రతిఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. తద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని తెలిపారు. శిబిరంలో 107 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి 12 మంది జ్వర పీడితులకు మలేరియా, డెంగీ కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహించినట్టు చెప్పారు. కార్యక్రమంలో వైద్యులు అఖిల్, సదానందం, సీహెచ్‌ఓ మధుసూధన్‌రెడ్డి, సూపర్‌వైజర్ పద్మావతి, హెచ్‌ఏలు లచ్చయ్య, రఘుప్రసాద్, శ్రీనివాస్, ఏఎన్‌ఎంలు సుహాసిని, రూత్, కల్పన తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలతో చిన్నారుల వికాసం



మాట్లాడుతున్న సూపర్‌వైజర్ రమాదేవి

నర్సంపేట : అంగన్‌వాడీ కేంద్రాలతో చిన్నారుల్లో శారీరక, మానసిక వికాసం పెంపొందుతుందని నర్సంపేట సెక్టార్ సూపర్‌వైజర్ రమాదేవి తెలిపారు. నర్సంపేట ప్రాజెక్టు పరిధిలోని 4వ అంగన్‌వాడీ కేంద్రంలో ఈసీసీఈ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి అతిథిగా హాజరై మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు 30–36 నెలల చిన్నారులకు నర్సరీ, 36–48 నెలల వరకు ఎల్‌కేజీ, 48–60 నెలల వరకు యూకేజీ అందిస్తామని చెప్పారు. చిన్నారుల సామాజిక, సాంఘిక, భాష, భావోద్వేగ అభివృద్ధికి, మేథో వికాసం పెంపునకు అంగన్‌వాడీ కేంద్రాలు ఉపయోగడతాయని వివరించారు. అనంతరం చిన్నారులకు మోతె ఇంద్రసేనారెడ్డి జంతువులు, బిల్డింగ్ బ్లాక్స్, కిచెన్ సెట్, కలర్ రింగ్స్, అమ్మాయి, అబ్బాయి బొమ్మలు బహూకరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ, అంగన్‌వాడీ టీచర్లు నల్ల భారతి, గౌసియా, ఆయా సునీత, తదితరులు పాల్గొన్నారు.

నేడు పాపన్న జయంతి



నర్సంపేట రూరల్ : నేడు (ఆదివారం) పట్టణంలో సర్వాయి పాపన్న 374 జయంతి వేడుకలు నిర్వహించనున్నట్టు మోకుదెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గొడిశాల సదానందం తెలిపారు. నర్సంపేట మండలంలోని గురిజాలలో పాపన్న జయంతి వేడుకల కరపత్రాలను శనివారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. గౌడ కులస్తులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మర్ద గణేష్, మంచిక దేవేందర్, గొడిశాల సంతోష్, వేముల వేణు, శ్రీను, గొడిశాల శ్రీనివాస్, సంతోష్, పెరుమాండ్ల సాంబయ్య, జనగాం నవీన్, రాజు, సతీష్, రాంబాబు, వినయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



నర్సంపేట : పట్టణంలోని 16వ వార్డుకు చెందిన ఆగారపు సాయిలు ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి శనివారం రూ.7,500 సాయం అందజేశారు. తొలుత బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు శీలం రాంబాబు, ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజు, గూడూరు సందీప్, సీనియర్ నాయకులు పృథ్వీ, చిలుక కుమార్, పానుగొంటి రవీంద్రచారి, మునిగె యాకూబ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు పల్లకొండ శ్రీను, సామల ప్రవీణ్, అన్వేష్, శ్యామ్, మాస్ స్వామి, పొన్నాల ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.